## ఇల్లులేని పేదరికం ఉండకూడదన్నదే లక్ష్యం
### కౌన్సిలర్ హేమ దేవేందర్

**కొత్తూరు, ప్రభాతవార్త, మే26 :** ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు లక్ష్యంగా కాంగ్రెస్ ముందడుగు వేస్తుందని, పేదల సంక్షేమం కోసం కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. ఇందిరమ్మ పథకం లబ్దిదారుడు కాట్రాజ్ ఇంటికి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల కలగానే మిగిలిపోకుండా, వారి కలలను సాకారం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డుకు, గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని, తదుపరి విడతలో మరిన్ని ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సురేష్, ముక్తార్, శివకుమారన గౌడ్, రాజేష్, చందు, రఘు, మిథున్, ఎం.శ్రీను, జగదీష్, ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు

**శంకర్ పల్లి, మే 26, ప్రభాతవార్త:**



శంకర్‌పల్లిమండలంలోని మరకత శివాలయం లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీస్టెప్పుహారంవేయడంజరిగింది. అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి అమ్మవారికి శ్రీ స్టెప్ హారాన్ని బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయఅర్చకుడు ప్రమోద్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి
### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న డిఆర్‌ఓ హరిప్రియ, అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 26, ప్రభాతవార్త:** ప్రజావాణిలోప్రజల నుంచి అందిన ధరఖాస్తులను, ఫిర్యాదులను, వినతులను వెంటనే పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన ధరఖాస్తులను స్వీకరించారు. దీనిలో జిల్లా వ్యాప్తంగా 76ఫిర్యాదులు అందినట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకుసూచించారు. ప్రజలనుంచి వచ్చిన ధరఖాస్తులు, పిర్యాదులపై చేపట్టిన చర్యలు ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ధరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికపుడు స్పందించి సమస్యలను పరిష్కరించాలనిఆయన అన్నారు. డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లాలా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## విద్యారంగాన్ని గాలికొదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (మే26) :** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యా రంగాన్ని కాపాడలేక సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశారని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా సమస్యలను సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి, పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరంచేసే కుట్ర చేస్తున్నారని, అందులో భాగంగానే కేంద్రంలో నూతనంగా జాతీయ విద్యావిధానం 2020 పేరుతో విద్యా కార్పొరేటీకరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రలో ఇంటిగ్రేడెడ్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభించలేదని, ఉన్న గురుకులాలను బలోపేతం చేయకుండా గురుకుల ఇంటర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.

## మాంసం దుకాణాన్ని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి



**శంకర్‌పల్లి, మే 26, ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో గలబీఫ్ షాపును తొలగించాలని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యోగేష్ కు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు విలేకరులతో మాట్లాడుతూ కాలనీలోఉన్న బీఫ్ షాప్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళేబారాల వ్యర్థాలను తీయకుండా అక్కడే వదిలి వేయడం వల్ల ప్రజలు దుర్వాసనను భరించలేక పోతున్నారని పేర్కొన్నారు. కళేబరాల ఎముకలను కుక్కలు ఎక్కడపడితే అక్కడ ఇండ్ల ముందు వేసి వెళ్ళిపోతున్నాయని తెలియజేశారు. వెంటనే కాలనీ లోని ఇండ్లమధ్యనుండి బీఫ్ షాపును వెంటనే తొలగించాలని ప్రజలు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు కాలనీవాసులు తెలిపారు.

## అక్రమంగా నిర్మించిన రేషన్ దుకాణాన్ని తొలగించాలి



**మేడ్చల్, మే 26, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని తుమ్మ చెరువు భూమిలో అక్రమంగా నిర్మించుకున్న రేషన్ దుకాణాన్ని తొలగించాలని కోరుతూ మేడ్చల్‌కు చెందిన పంజగారి అంజనేయులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని తుమ్మ చెరువు భూమి సర్వేనెంబర్ 1133లో గల ఎఫ్‌టీఎల్ పరిధిలో సులబ్ కాంప్లెక్స్ వెనుకాల స్వర్ణలత రేషన్ దుకాణం ఏర్పాటు చేసుకుని షెడ్డును ఏర్పాటు చేయడానికి పూనుకుంటున్నారు. అధికారులు స్పందించి చెరువు స్థలంలో అక్రమంగా వేసిన రేషన్ దుకాణం గదిని తొలగించాలని, లేదా పట్టణంలోని మిగతా రేషన్ దుకాణ దారులకు గదులు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని అంజనేయులు ఫిర్యాదులో కోరాడు.

# ఇందిరమ్మ రాజ్యంలో రూ.75 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు
### ఉపముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క



**తలకొండపల్లి మే 26, ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్రంలోని నూతనంగా ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు 75 వేల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి సంక్షేమ పనులు నిర్వహిస్తున్నామని, గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు దోపిడీ చేసి కనీసం ఒక ఎకరాన్ని కూడా సాగునీరు అందించలేకపోయిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన 33/11 సబ్స్టేషన్, 200 కోట్ల రూపాయలతో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపన చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు, ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లుబట్టి విక్రమార్క మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని కార్పొరేషన్లకు ఏ ఒక్క రూపాయి కేటాయించలేదని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కోసం 6000 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించిందన్నారు. నూతనంగా రాష్ట్రంలోని గిరిజనుల కోసం గిరిజన వికాస్ పథకం కింద 12600 కోట్లు, హాస్టల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఒక వెయ్యి కోట్లతో మెచ్చర్జీలు పెంచిందన్నారు. రైతుల కోసం రైతులు పండించిన పంటకు మద్దతు ధరలతో పాటు 500 రూపాయల బోనస్ కోసం మూడు పాయింట్ ఐదు కోట్ల రూపాయలు, ప్రజలందరికీ సన్న బియ్యం 1800 కోట్లు రైతుల ఇన్సూరెన్స్ కోసం ఒకవేళ 1589 కోట్లు, 29 లక్షల పంప్ సెట్లకు 11496 కోట్లు, భూమి లేని నిరుపేదలకు 600 కోట్ల రూపాయలు మేర బడ్జెట్లో కేటాయించినట్లు ఆయన చెప్పుకోచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ కోసం ఇప్పటికే 22,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశామని, దీంతోపాటు రైతు భరోసా కింద 7500 కోట్ల రూపాయలు, మా లక్ష్మి పథకం కింద ఉచిత బస్ కోసం 3600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో 15 లక్షల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు 20 లక్షల మందికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు ద్వారా ద్వారా ఈ ప్రాంతానికి ఈ ప్రాంతానికి నీళ్ల తెచ్చే విధంగా నీళ్ల తెచ్చే విధంగా కృషి చేస్తానాన్ని ఆయన కొనియాడారు బిఆర్ఎస్ లో దయ్యాలు ఉన్నాయంట దయ్యాలు దయ్యాలను రానివ్వద్దని రాష్ట్రం నుంచి తరిమేయాలని ఆయన నాయకులకు సూచించారు కల్వకుర్తి శాసనసభ సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గానికి 132కెవి మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని ఆయన కోరారు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకారం అందించాలని ఆయన తెలిపారు గిరిజన వికాస్ పథకానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ ఆయనను విన్నవించారుపాల్గొన్న ఎమ్మెల్యేలు. మెగా రెడ్డి. వంశీకృష్ణ. పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాసింగ్. రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్.. కార్పొరేషన్ చైర్మన్ చెల్లా నర్సింహారెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి. ఆమనగల్ మార్కెట్ చైర్మన్ యాడ గీతా నరసింహ. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి. హ్యాపీ టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి. పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి. ఐల కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి. పిసిసి మెంబర్స్ శ్రీనివాస్ గౌడ్. రామ్ రెడ్డి. నాయకులు. బట్టు కిషన్ రెడ్డి. లక్ష్మీదేవి రఘురాములు కాకి కృష్ణ మోహన్ రెడ్డి మోహన్ రెడ్డి. సరిత గణేష్. శ్రీనివాస్ రెడ్డి. వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి. బిచ్చ నాయక్. రాజేందర్. టీజీ ఎస్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చైర్మన్ ముషారఫ్ అలీ పారుకి ఎల్ పాండే చీఫ్ ఇంజనీర్ గోపాలకృష్ణ. బాలకృష్ణారావు విజయకుమార్. చంద్రశేఖర్. నరసింహారెడ్డి గణపత్ రెడ్డి. శైలేందర్ రాజ్. వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్‌పార్టీ నాయకులుకార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే నివేదిక అందజేయాలి
### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే26, ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో వాస్తవికత ను పరిశీలించి సర్వే నివేదిక ను అందజేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం మద్గుల్‌చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో 50రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యతిథిగా విచ్చేసి పలుసూచనలు, సలహాలుచేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినభూభారతి చట్టానికి అ నుగుణంగా భూముల సర్వే నిమిత్తంశిక్షణ వ్వడం జరుగుతుందన్నారు.

మొదటి విడతలో వికారాబాద్ జిల్లాలో 151 మందికి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా భూసర్వే ప్రక్రియ కొన సాగించేందుకు సరైన శిక్షణ నుపొందాలని కలెక్టర్ సూచించారు.

శిక్షణసమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహనకల్పించు కోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రస్తుతంశిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూముల ు కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగాశిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణా సామాగ్రి కిట్ల ు కలెక్టర్ అందజేశారు. జిల్లా కలెక్టర్‌తోపాటుఅదనపుకలెక్టర్‌లింగ్యానాయక్, శిక్షణ కార్యక్రమంలోసర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడికేశవ్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

**అధికారులుసమయపాలన పాటించాలి**
**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, మే26, ప్రభాతవార్త:** ప్రజావాణికి హాజరయ్యే జిల్లా అధికారులు సమయపాలన పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసుచంద్ర లతో కలసి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యా నాయక్ అర్జీల ు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా అధికారులు సమయపాలన పాటిస్తూ తమ సిబ్బంది కూడా కార్యాలయ సమయానికి హాజరు అయ్యేవిధంగా మార్గదర్శకాల ు సూచించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీల ు పరిశీలించి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజావాణిలో రెవె న్యూ, భూసర్వే, పౌరసరఫరాలు, హౌసింగ్, పెన్షన్లు, గ్రామీణ, పోలీస్, పంచాయతీ రాజ్ కు సంబంధించి 125 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# యుక్త వయసులో ఉద్యమాల బాటపట్టి ఊపిరిపోయిన యువతి

**అమ్మానాన్నలకు దూరంగా అడవుల వైపు**
**సాధించింది శూన్యం..మృతదేహం కూడా దక్కని దైన్యం**
**షాద్‌నగర్ అడ్డాగా గతంలోనూ మావోల కదలికలు**
**2005లో కానిస్టేబుల్ ప్రకాష్ హత్య**
**ప్రతీకారంగా మావోయిస్టు జంగయ్య ఎన్‌కౌంటర్**



తెలంగాణ ఉద్యమంలో మావోయిస్టు భూమిక (ఫైల్)

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే26 :** ఆడుతూ పాడుతూ గడపాల్సిన చిన్న వయసులో కన్నవారిని విడిచిపెట్టి ఉన్న ఊరిని వదిలిపెట్టి అన్నల బాట పట్టిన ఓ చెల్లెలి విషాదగాథ ఛత్తీస్‌ఘర్ ఎన్‌కౌంటర్‌తో బయటపడింది. ఆమె పేరు విజయలక్ష్మి.. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని వేములనర్వ గ్రామం సాయిలు గౌడ్, రాధమ్మల కూతురైన విజయలక్ష్మి స్థానికంగానే ఉన్నత, జూనియర్ కళాశాల చదువులు చదివింది. ఈ తర్వాత మహబూబ్‌నగర్ ఎన్టీఆర్ కళాశాలలో డిగ్రీ, నిజాం కళాశాలలో ఎల్.ఎల్.బి చదివింది.

ఈ దశలోనే ఉద్యమాల పట్ల ఆకర్షితురాలయ్యింది. కళాశాలలో చదివే సమయంలో నువ్వు అచ్చడం భూమికలా ఉంటావు అన్న మిత్రుల మాటలు విన్న ఆమె నక్సల్ ఉద్యమానికి వెళ్లిన తర్వాత తనపేరును భూమికగా మార్చుకుంది. 12 ఏళ్ల క్రితమే తల్లిదండ్రులను పూర్తిగా వదిలిపెట్టి అదృశ్య శక్తిగామారి అడవుల్లోకి వెళ్లిపోయింది. చివరికి చత్తీస్‌ఘడ్‌లో పోలీసుల చేతిలో కన్నుమూసింది. ఈ విషాదం.. ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో కేశంపేట మండలం మాత్రమే కాదు.. షాద్‌నగర్ నియోజకవర్గం కూడా ఉలిక్కిపడింది.

**మృతదేహం కోసం..**

ప్రస్తుతం ఈమె మృతదేహం చత్తీస్‌ఘడ్ పోలీసుల ఆధీనంలో ఉంది. ఆమె కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తీసుకువెళ్లేందుకు గత కొద్ది రోజులుగా పడిగాపులు పడుతున్నారు. పోలీసులు మాత్రం మృతదేహాన్ని ఇవ్వకుండా కుటుంబ సభ్యులను వేధిస్తున్నారు. చివరకు తమ బిడ్డను కడసారి చూసుకునే పరిస్థితి కూడా ఆ కుటుంబానికి లేకుండా పోయింది. ఇటువంటి దీనమైన పరిస్థితుల్లో మావోయిస్టుల మరణాలు చోటు చేసుకుంటుండడంతో ఉద్యమ లక్ష్యంపైన, ఉద్యమాల పైన నీలి నీడలు కమ్ముకుంటున్నాయి.

**షాద్‌నగర్‌లో మళ్లీ మావో ఛాయలు..**

షాద్‌నగర్ నియోజకవర్గంలో మావోయిస్టుల ఛాయలు ఈరోజు కొత్తేంకాదు. 20 ఏళ్ల క్రితం ఇక్కడ ఇలాంటి కదలికలు చాలా కనిపించాయి. ముఖ్యంగా 2005లో బాలానగర్ వద్ద ఎస్ఐ ఫజ్లూర్ రెహమాన్‌ను టార్గెట్ చేసిన మావోయిస్టులు పొరపాటున కానిస్టేబుల్ ప్రకాష్‌ను పొట్టనపెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా పోలీసులు ఫరూఖ్‌నగర్ మండలంలోని నేరెళ్ల చెరువులో నివాసం ఉండే నల్గొండ జిల్లా మావోయిస్టు కార్యదర్శి జంగయ్యను ఎన్‌కౌంటర్ చేశారు. గతంలో కొందుర్గు మండలంలోని టేకులపల్లి, ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల, తదితర చోట్ల మావోయిస్టుల సానుభూతిపరులను పోలీసులు గతంలో అదుపులోకి తీసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అయితే గత 20 ఏళ్ల కాలంగా ఇలాంటి సంఘటనలకు ఆస్కారం కనిపించలేదు. తాజాగా విజయలక్ష్మి మరణంతో మరొక్కసారి నియోజకవర్గం ఉలిక్కిపడింది. ఈ వ్యవహారం ప్రస్తుతం పోలీసులకు సవాలుగా మారింది. గ్రామీణ ప్రాంతాలను ఆవాసాలుగా చేసుకొని మావోయిస్టులు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. జనాలలోనూ ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారడం గమనార్హం.



మృతదేహం కోసం ఎదురుచూస్తున్న విజయలక్ష్మి కుటుంబ సభ్యులు


ముక్తాపూర్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

## ముక్తాపూర్‌లో బడిబాట

**నాగల్‌గిద్ద, మే 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్తాపూర్‌లో సోమవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఆయా వీధులగుండా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే బడిఈడు చిన్నారులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాపుశెట్టి, ఉపాధ్యాయులు రమేష్, లింగమేశ్వర్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

**చౌటకూరులో...**


చౌటకూరులో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**చౌటకూరు, మే 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడి టీచర్లు, అమ్మ ఆదర్శపాఠశాల కమిటి సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. గ్రామంలోని వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే బడిఈడు చిన్నారులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందుకుంటే కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల బాధ్యులు పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 26, ప్రభాతవార్త:** పట్టణంలోని భారతీయ విద్యా మందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం (2000-2001) సోమవారం సంగారెడ్డిలో నిర్వహించారు. 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా భారతీయ విద్యా మందిర్ పాఠశాల వ్యవస్థాపకులు పుసలా లింగగౌడ్ మాట్లాడుతు పాఠశాలలో చదువుకొని వివిధరంగాల్లో వివిధ హోదాల్లో వృత్తి కొనసాగుతున్న పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యర్థులు ఒకరికొక్కరు చిన్ననాటి జ్ఞపకాలు గుర్తుచేసుకొని తమ అనుభవాన్నీ పంచుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో ఆట పాటల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్‌ను, గురువులను సత్కరించారు.

### జీలుగ సాగుతో అధిక భూసారం : ఏడిఏ బాబునాయక్


జీలుగు విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**రాయపోల్, మే 26 ప్రభాతవార్త :** రైతులు జీలుగు విత్తనాలు వాడి భూసారం పెంచుకోవాలని ఏడిఏ బాబునాయక్ రైతులకు సూచించారు. సోమవారం రాయపోల్ లోని ఆగ్రోస్ సేవ కేంద్రాల్లో రైతులకు సబ్సిడీపై జీలుగు, జనుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీలుగు విత్తనాలు వాడడంవల్ల భూసారం పెరుగుతుందని, రసాయన ఎరువుల ఖర్చు తగ్గించుకోవడంతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చని తెలిపారు. అదేవిధంగా వర్షాలు తొందరగా పడుతున్నాయని రైతులు తొందరపడి పత్తి, మొక్కజొన్న తదితర విత్తనాలు ఇప్పుడే నాటవద్దని రైతులకు సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ షాపులల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తప్పని సరిగ్గా పంట అయిపోయేవరకు రసీదులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు,ఎరువులు అమ్మే వారి వద్ద విత్తనాలు,ఎరువులు తీసుకోవద్దని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఈవోలు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ

**చౌటకూరు, మే 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతుకు జీలుగ విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందచేశారు. పుల్‌కల్ మండలంలో రైతులకు జీలుగ విత్తనాలు పంపిణికి సిద్దంగా ఉన్నాయని, విత్తనాలు అవసరమైన రైతులు మండల వ్యవసాయ కేంద్రంలో పట్టాపాసు పుస్తకం, ఆధార్‌కార్డును చూయించి విత్తనాలను అందుకోవాలని మండల వ్యవసాయ అధికారి చైతన్య పేర్కొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

**మర్కుక్, మే 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి సోమవారం ఎర్రవల్లి ముదిరాజ్ సంఘం నాయకులకు రూ.లక్ష నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్‌ల కులదైవం పెద్దమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి అడుగగానే రూ.లక్ష విరాళం అందించిన కరుణాకర్‌రెడ్డికి ముదిరాజ్ సంఘం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్, నాయకులు రాంమోహన్‌రెడ్డి, సాయిని మహేష్, ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని స్వామి, సిహెచ్.స్వామి, కుంట సత్యం, బాలచంద్రం, నారని మల్లేష్ పాల్గొన్నారు.


ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేస్తున్న కరుణాకర్‌రెడ్డి

# లైసెన్స్ సర్వేయర్లను సిద్ధం చేస్తున్నాం

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** భూకొలతల సమస్యలను తీర్చడానికి లైసెన్స్ సర్వేయర్లను సిద్ధం చేయడం జరుగుతుందని సిద్దిపేటజిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. సోమవారం లైసెన్స్ సర్వేయర్లుగా మొదటి విడతలో ఎంపికైనవారికి ల్యాండ్ సర్వే రికార్డ్సు శాఖ ద్వారా సోమవారం నుంచి జూలై 26వ తేదీ వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు కోసం సర్వేయర్ల సేవల అవసరం అధికంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద సర్వేయర్ల కొరత ఉన్నందున అర్హత ఉన్న వారిని ఎంపిక చేసి రెండు నెలలు శిక్షణ ఇప్పించి లైసెన్స్ సర్వేయర్లుగా తీర్చిదిద్దడం జరుగుతుందని చెప్పారు. సర్వేయర్ల కొరతతో భూ కొలతల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండడం మూలంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి కూడా అధిక ధరఖాస్తులు భూ సంబంధమైనవే వస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూమి కొలతల ఆధారంగానే రైతులకు టెంపరరీ భూధర్ కార్డు, పర్మనెంట్ భూధార్ కార్డులను కేటాయించడం జరుగుతుందన్నారు. సర్వే నంబర్ల వారీగా సబ్ డివిజన్, డివిజన్ల వారీగా భూ కొలతలను కొలవడంలో నైపుణ్యం సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న వారికి సర్వే మెటీరియల్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ సదానందం, ఏడి ల్యాండ్ సర్వే వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సర్వే మెటీరియల్ కిట్‌ను అందజేస్తున్న కలెక్టర్ మను చౌదరి


ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్న దృశ్యం

## రైతులు ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**కోహెడ, మే 26, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ ఐడి విధానంలో భాగంగా తెలంగాణలోని రైతులు విధిగా తమ భూములను ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏఈవో శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని తంగళ్లపల్లిలో సోమవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఈవో శివకుమార్ మాట్లాడుతూ ఈఐడిలో రైతు పేరు, ఆధార్, పోన్ నంబరు, పాసుబుక్ వివరాలు, భూమి రకం, సాగు వివరాలు ఉంటాయన్నారు. కేంద్ర పథకాలైన పిఎం కిసాన్ నిధి, ఫసల్ బీమా, సాయిల్ హెల్త్ కార్డుకు ఐడి కార్డు తప్పనిసరి అని తెలిపారు. రైతులందరూ ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి రైతుకు ఆధార్ నంబరులాగా ప్రత్యేక రైతు గుర్తింపునంబరు ఇవ్వడం జరుగుతుందన్నారు.

### కాంగ్రెస్ పార్టీ మిర్జాపల్లి గ్రామ అధ్యక్షుడిగా భాస్కర్‌గౌడ్

చిన్నశంకరంపేట, మే 26, ప్రభాతవార్త: మిర్జాపల్లి నూతన గ్రామ కాంగ్రెస్ కమిటిని సోమవారం ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా భాస్కర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా సందీప్, సభ్యులుగా సిద్దిరాములు, కుమార్, రాజుగౌడ్, నరేష్, సలహదారులుగా సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, విజయ్, శ్రీశైలం, రాజు, శంకర్, రవి, ముత్యాలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి యోగా సమావేశాలు : మద్దెల భరత్

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 24, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆదేశానుసారం 27వ తేదీ (మంగళవారం) నుంచి 21.06.2025 (శుక్రవారం) వరకు వివిధ విభాగాలలో యోగా సమావేశాలు నిర్వహించనున్నట్లు యోగ శిక్షకులు మద్దెల భరత్ తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు మున్సిపల్ కార్యాలయంలో మధ్యాహ్నం 12.30 గంటలకు ఖిసాధారణ యోగ ప్రోటోకాల పై ఆశా వర్కర్లకు మరియు కమ్యూనిటీ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.దేవేందర్ పాల్గొననున్నారని తెలిపారు.

### రైతులను మోసగిస్తే చర్యలు తప్పవు : ఏడిఏ

**గజ్వేల్ టౌన్, మే 26 (ప్రభాతవార్త):** నకిలీ, కాలంచెల్లిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు విక్రయించి మోసగిస్తే చట్ట ప్రకారం శిక్షలు తప్పవని గజ్వేల్ ఏడిఏ బాబునాయక్ హెచ్చరించారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర రైతు సేవాకేంద్రం, శ్రీ సాయి ఫర్టిలైజర్, శివగంగ ఫర్టిలైజర్, ఎరువులు, విత్తనాల దుకాణాలను స్థానిక ఏఓ నాగరాజుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు విధిగా విత్తనాల, ఎరువుల, పురుగు మందుల లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. లైసెన్స్ కలిగిన కంపెనీల నుండి వచ్చిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని అన్నారు. షాపుల వద్ద విత్తనాలు, ఎరువుల ధరల పట్టికను రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఏవి కొన్నా రైతుల సంతకం తీసుకొని రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే పిడిచట్టం ద్వారా కేసులు నమోదు చేసి శిక్షించడం జరుగుతుందన్నారు. డీలర్లు స్టాక్ రిజిష్టరులో రోజువారి అమ్మకం, నిల్వలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విత్తన దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.


గజ్వేల్‌లోని ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారులు


అల్లాదుర్గంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్న దృశ్యం

## మండల సమాఖ్య నూతన కార్యవర్గం

**అల్లాదుర్గం, మే 26,ప్రభాతవార్త:** మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అల్లాదుర్గంలోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల సమైఖ్య కార్యవర్గ అధ్యక్షురాలిగా స్రవంతి, కార్యదర్శిగా లక్ష్మి, కోశాధికారిగా చంద్రకళలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐకెపి ఎంపిఎ నాగరాజు, ఈసిలు సత్యనారాయణ, బేతయ్య, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

### బీరప్పస్వామి కామరతి కళ్యాణ మహోత్సవం

**హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి**

**హవేలిఘనపూర్, మే 26, ప్రభాతవార్త:** మండలంలోని వాడి గ్రామంలో కురుమ సంఘ సభ్యులు కనుల విందుగా నిర్వహించిన శ్రీబీరప్ప కామరతి కళ్యాణానికి బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి హజరయ్యారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి బిఆర్ఎస్ నాయకులకు కురుమ సంఘం సభ్యులు శాలువకప్పి సన్మానించారు. కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆలయ అభివృద్ధికి రూ. 25000 విరాళం అందజేశారు. కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీటీసీల పురం జిల్లా అధ్యక్షులు మాణిక్య రెడ్డి జిల్లా నాయకులు సతీష్ రావు మాజీ సర్పంచ్ యామిరెడ్డి చిన్న గౌడ్ మాజీ ఎంపీటీసీలు జ్యోతి సిద్ధిరాం రెడ్డి బిక్షపతి రెడ్డి మల్లయ్య సాయిలు చంద్రమోహన్ గౌడ్ కిరణ్ గౌడ్ బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి


ఎస్ఐకి వినతిపత్రం అందిస్తున్న బిజెపి, బిజెవైఎం నాయకులు

**పాపన్నపేట, మే 26, ప్రభాతవార్త :** రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవధ నిషేధ చట్టాన్ని అతిక్రమించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సతీష్, ఎస్సై శ్రీనివాస్‌గౌడ్‌కు బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజశారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు వడ్ల సంతోష్‌చారి మాట్లాడుతూ గోవులను వధించడం చట్టరీత్యా నేరం అని తెలిసిన కొందరు హిందువుల ఆరాధ్య దైవం గోమాతను,, ఆరోగ్యంగా ఉన్న గోవులను వధిస్తున్నారని ఆరోపించారు. వీటిని అడ్డుకుంటున్న బిజెపి, బజరంగ్దళ్, బీజేవైఎం నాయకుల పైన ఇష్టానుసారం దాడులకు పాల్పడుతున్నారని, ఇకమీద ఇలాంటి చర్యలు పునరావృతం అయితే గోవులను అక్రమంగా తరలించినట్లయితే బిజెపి, అనుబంధ సంస్థలు ఎక్కడికక్కడ గోవులను పట్టుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ నరేష్, బీజేవైఎం జిల్లా లీగల్ సెల్ కో కన్వీనర్ సుంకరి సతీష్, మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి నాయకులు ఆకుల సుధాకర్ పాపన్నపేట మాజీ సర్పంచ్ ఇమ్మానియేల్ బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు కేరూరి జగదీష్ బీజేవైఎం మండల నాయకులు మనోహర్, రాకేష్, భరత్ గౌడ్, గోపాల్ రామతీర్థం, గోపాల్ శేరిపల్లి, భానుప్రసాద్, ఉన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మే 26 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన ఎరుకలి రాజయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి మాజీ సర్పంచ్ భాస్కర్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని మాజీ సర్పంచ్ భాస్కర్ తెలిపారు. వారితోపాటు నాయకులు పాపోల్ల రాజు, బబ్బూరి శ్రీనివాస్, సుర్వి బాల్ నర్సయ్య, పుట్ట రవి, కరుణాకర్, బాబు, భద్రయ్య తదితరులు వున్నారు.

# ధాన్యం కొంటారా..ధర్నా చేయమంటారా ?

### తహసీల్దార్‌ను నిలదీసిన రైతులు

**అల్లాదుర్గం, మే 26, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులుగా తిండి తిప్పలు లేకుండా గోశలు పడుతున్న తమను పట్టించుకునే వారు లేకపోవడంతో అన్నదాతలు ఆగ్రహించి సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అధికారిని నిలదీశారు. ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే కొనేవారు లేక కొనుగోలు కేంద్రంలోనే కుటుంబ సభ్యులకు దూరంగా తిండితిప్పలు లేకుండా పడిగాపులు కాస్తున్నామని రైతులు తహసీల్దార్ ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రానికి చేరుకున్న ధాన్యాన్ని తూకం చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. లారీల కొరత, గన్నీ బ్యాగుల కొరత అని చెప్పే అధికారులు వాటిని సమకూర్చడంలో విఫలమవుతునానరని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని లారీల్లో తరలించేలా చర్యలు తీసుకోవాలని, లేకుంటే రోడ్డుక్కి ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మల్లయ్య రైతులకు హామిఇవ్వడంతో అన్నదాతలు శాంతించారు.


తహసీల్దార్‌న నిలదీస్తున్న రైతులు

### ఎరువులు అధిక ధరలు విక్రయిస్తే చర్యలు తప్పవు

**వ్యవసాయ అధికారి నూతన్ కుమార్**

**నారాయణఖేడ్, మే 26 ప్రభాతవార్త :** ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి నూతనకుమార్ అన్నారు. సోమవారం జుకల్ రైతువేదికలో నారాయణఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.నూతన్ కుమార్ ఆధర్యంలో ఫర్టిలైజర్ డీలర్స్ అందరికి కోరమండల్ కంపెనీ వారు సంగారెడ్డి జిల్లాకు ఈపాస్ మెషిన్లు ఆండ్రాయిడ్ వెర్షన్ లి1 మెషిన్లు ఇవ్వడం జరిగింది. ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే ఎరువులు రైతులకు ఇవ్వాలని ఆయన చెప్పారు. రైతులు ఎరువులు తీసుకునే సమయంలో ఆధార్‌కార్డు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే నాసిరకం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కానీ విక్రయిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాస్‌ప్రసాద్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు శంకర్, మహేష్, వెంకటేశం, ప్రవీణ్‌చారీ, హరికృష్ణ, ఆసియబేగం శ్రీకాంత్ రాహుల్, అదేవిధంగా కోరమండల్ కంపెనీ ప్రతినిధులు ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, అన్ని మండలాల ఫర్టిలైజర్ డీలర్స్ పాల్గొన్నారు.

### చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం

**నారాయణఖేడ్, మే 26 ప్రభాతవార్త :** నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలోగల శ్రీభక్తమార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమోళీశ్వరుడికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు చంద్రమోళీశ్వరుడికి పుష్పార్చన, గీతా పారాయణం, లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజలు పద్మశాలి కులబాంధవుల ఆధ్వర్యంలో, భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమం అనంతరం గుజ్జేరి పూర్ణచందర్ మధువాణి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

## 4925 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

**సిర్గాపూర్, మే 26, ప్రభాతవార్త:** సిర్గాపూర్‌లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో 77 మంది రైతుల నుంచి 4925.20 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని ఐకెపి సిసి సంతోష్ తెలిపారు. అలాగే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమకు చర్యలు తీసుకున్నట్లు సంతోష్ వివరించారు.

### ఖాజాపూర్ పాఠశాలలో పోషకుల సమావేశం

**సిర్గాపూర్, మే 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖాజాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం పోషకుల సమవేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని వసతులతో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, ఏకరూప దుస్తువులు అందిస్తామని, అందుకు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలని తల్లిదండ్రులకు సూచించారు.

### సైబర్ నేరాలతో జర జాగ్రత్త : ఎస్ఐ

**సిర్గాపూర్, మే 26, ప్రభాతవార్త:** సైబర్ నేరాలతో ప్రజలు జర జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ పేర్కొన్నారు. కొందరు అత్యాశకుపోయి అవగాహన లేక సైబర్ నేరాలకు గురవుతున్నారన్నారు. లోన్‌యాప్‌ల జోలికి వెళ్లవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల నంబర్ల నుంచి ఫేస్‌బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దని సూచించారు. మోసపూరిత ఆఫర్లకు కొంత పెట్టుబడి పెడితే అధికంగా డబ్బులు వస్తాయని లాంటి మాయమాటలకు మోసపోవద్దన్నారు. ఓఎల్ఎక్స్ యాప్‌లలో తక్కువ వస్తుందని కొందామని మోసపోవద్దన్నారు. ఇతరులకు ఆ మెసేజ్‌లను ఫార్వార్డ్ చేయవద్దన్నారు. ఓటిపిని ఇతరులకు చెప్పవద్దన్నారు. సైబర్ నేరాలకు గురయితే వెంటనే 1930కి కాల్ చేయాలని సూచించారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్, మే 26, ప్రభాతవార్త:** అనారోగ్యంతో అవస్థలు పడుతున్న మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వారికి కార్పోరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్స అందుకునేందుకు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. మండల పరిధిలోని ముబారక్‌పూర్ గ్రామానికి చెందిన పండరికి 37వేలు, బొక్కస్‌గావ్ గ్రామానికి చెందిన బాల్‌రెడ్డికి 21వేలు, అంతర్‌గావ్ గ్రామానికి చెందిన రాథోడ్ భూలిబాయికి 17వేల,గౌడ్‌గామ్ గ్రామానికి చెందిన మేత్రి సంగీతకు 24వేల రూపాయల సిఏఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ చౌహాన్, జ్ఞానేశ్వర్ పాటిల్, విష్ణువర్ధన్‌రెడ్డి, జింకల వెంకటేష్ మిస్కిన్ పాటిల్, జింకల రమేష్, అక్బర్, జైరాజ్, ప్రకాస్ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి అండగా ఉంటా

**కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**

**హవేలీఘనపూర్, మే 26, ప్రభాతవార్త:** విద్యుత్ ఘాతంతో మృతి చెందిన లింగం ఎల్లం కుటుంబాన్ని కంటారెడ్డి తిరుపతిరెడ్డి పరమర్శించారు హవేలీఘన్పూర్ మండలం వాడి గ్రామంలో లింగ ఎల్లం కుటుంబాన్ని పరమార్శించారు. తనవంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వపరంగా ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని ఆయన కోరారు. ఆయన వెంట జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, జిల్లా నాయకులు సతీష్‌రావు, మాజీ సర్పంచులు యామిరెడ్డి, చిన్న గౌడ్, మాజీ ఎంపీటీసీలు జ్యోతి, సిద్దారెడ్డి, బిక్షపతిరెడ్డి టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థి దశలోనే విజ్ఞాన శాస్త్రంపై అవగాహన అవసరం

**చిన్నశంకరంపేట, మే 26, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రంపై అవగాహన కలిగి ఉండాలని అగస్త్య ఫౌండేషన్ సభ్యులు అన్నారు. సోమవారం మండల పరిధి జంగరాయి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి ఉచిత శిభరం నిర్వహించారు. విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రంపై తక్కువ ఖర్చుతో కూడిన కార్యాచరణ ద్వారా నైపుణ్యాన్ని వెలికితీసే ప్రయత్నం చేశారు. పిల్లల వేసవి సెలవుల్లో ఇలాంటివి ఎంతో ఉపయోగపడుతాయని ఫౌండేషన్ సభ్యులు అన్నారు.

### జీలుగ, జనుము విత్తనాలు పంపిణీ

**ములుగు, మే 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వంటిమామిడి గ్రామంలోగల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో జీలుగ, జనుము విత్తనాల పంపిణీని ప్రారంభించినట్లు మండల ఇంచార్జ్ వ్యవసాయాధికారి వసంత రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీపై అందజేస్తున్న జీలుగ, జనుము విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలానికి 75 క్వింటాళ్ల జీలుగ, 20 క్వింటాళ్ల జనుము విత్తనాలు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం 50 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, మండలంలోని రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి విత్తనాలు పొందాలన్నారు. 50శాతం రాయితీపోగా 30 కిలోల జీలుగ బస్తాకు రూ.2140 చెల్లించి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతాడి శ్రీనివాస్, ఏఈఓ పృథ్వీ పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, మే 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామంలోగల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో రైతులకు 50 శాతం రాయితీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎం.వసంతరావు తెలిపారు. ప్రభుత్వం 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలానికి 150 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు కేటాయించగా 50క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి పర్మిట్ రాయించుకొని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు పొందాలని తెలిపారు. జీలుగ 30 కిలోల బస్తాకు రూ.2137.50 చెల్లించి తీసుకోవాలని అన్నారు.


రైతులకు జీలుగ విత్తనాలు అందజేస్తున్న ఏఓ వసంతరావు

## హక్కుల సాధనకు కృషి చేయాలి



సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న జయశ్రీకాంత్

**జిల్లెడుచౌదరిగూడ, మే, 26ప్రభాతవార్త:** సమాజంలో బీసిలహక్కుల సాధనకోసం కృషిచేయాలని బిసిసేన మహిళ అధ్యక్షురాలు ప్యాట జయశ్రీకాంత్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలోబిసిసేనమహిళ గ్రామకమిటీఎన్నిక కార్యక్రమంలో ఆమెపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీసిల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని అర్హులందరికి అదేవిదంగా కమిటీ సభ్యులుకృషి చేయాలని అన్నారు. ఎన్కౌంటర్లో మృతి చెందిన విజయలక్ష్మీ మృతదేహాన్ని వారి కుటుంబానికి అప్పజెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా చాకలి భారతమ్మ, ఉపాధ్యక్షురాలు బంగారు నర్సమ్మ, ప్రధాన కార్యదర్శి పద్మమ్మ,కార్యదర్శి మమత, కోశాధికారిగా బాలమణిలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసి సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ రూపకల్పనకు శ్రీకారం



నందిగామ హై స్కూల్ పరిసరాలను పరిశీలిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు.

**నందిగామ మే 26 ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం ఆర్అండ్ బి శాఖ అధికారులు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి హైస్కూల్ ను పరిశీలించారు. భవిష్యత్ తరాల కోసం పరితపిస్తున్న ఎమ్మెల్యే ఆదేశానుసారం పాఠశాల స్థలాన్ని సమగ్రంగా డిజిటల్ సర్వే నిర్వహించి పాఠశాలను అన్ని హంగులతో , మౌలికసదుపాయాలతో పాఠశాల నిర్మాణానికి నాంది పలుకుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఇ రాములు, ఏఈలు హేమంత్, భూపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ,మాజీ విద్యా కమిటీ చైర్మన్ జాంగారీ రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**షాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి



ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. షాబాద్ మండలంలో తాళ్లపల్లి, కేసారం, పోతుగల్, షాబాద్, కక్కులూరు, అంతారం గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ గత పదిహేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఇంటిని నిర్మించి ఇవ్వలేదన్నారు. ఎంతోమంది నిరుపేదలు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ హయాంలో అర్హతులైన పేదలందరికీ సొంత ఇల్లు కల నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాబాద్ మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పామేనా నర్సింలు, మంగలి చేన్నయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ అధ్యక్షులు పెంటా రెడ్డి, బర్ల యాదయ్య, రవీందర్ రెడ్డి, వేణు గారు భార్గవ్ రామ్ గారు సుభాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు, శ్రీరామ్ రెడ్డి, బుచ్చన్న, యాదగిరి, తొంట రామచందర్, చల్ల సంతోష్ రెడ్డి, మద్దూరు మల్లేష్, చంద్రయ్య, అస్మత్ పాష, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ఎంఈవో విజయ రామారావు.

**దుద్యాల్, మే 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి విజయరామరావు అన్నారు. సోమవారంమండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర తల్లిదండ్రులు,గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాపరంగా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు.గ్రామస్థుల సమక్షంలో పాఠశాల ఉత్తీర్ణత ను వివరిస్తూ ఉన్నతమైన ఉత్తీర్ణతలు ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులలో ప్రభుత్వ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరికీ వృత్యంతర శిక్షణ ను ఇచ్చి ప్రభుత్వ బడుల ు బలోపేతం చేయాలని ఆలోచన నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ బడులలోనే సాధ్యమని నిష్ణాతులైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే ఉత్తమమైన బోధన అందించబడుతుందని అన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లల ు ప్రభుత్వ బడులలో చేర్పించి ఉన్నతమైన విద్య ను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందర్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, నాయకులు మేర్గు వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఖాజ, ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్, మల్లప్ప, శ్రీనివాస్, వెంకటయ్య, సంపత్, నరసింహారావు, సిఆర్పి రాందాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్కూల్కు పాఠ్యపుస్తకాలు వంట సామాగ్రి అందజేత

**దౌల్తాబాద్,మే26,ప్రభాతవార్త:**ప్రభుత్వ ఆదేశానుసారం దౌల్తాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ,ప్రధానోపాధ్యాయులకు వంట సామాగ్రిని సోమవారంరోజు మండల విద్యాధికారి వెంకటస్వామి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఎంఆర్పి సిబ్బంది పాల్గొన్నారు

# ఆమనగల్లులో మిన్నంటిన దేశభక్తి

**- ఆర్మీకి మద్దతుగా తిరంగర్యాలీ,భారీగా పాల్గొన్న ప్రజలు**

**ఆమనగల్లు, మే26, ప్రభాతవార్త:** ఉగ్రమూకలపై భారత త్రివిధ దళాలు చేపట్టినఆపరేషన్ సింధూర్కు మద్దతుగా ప్రజలు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు.సంబురాలలో భాగంగా ఆమనగల్లు పట్టణంలో సోమవారం తిరంగర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో దేశభక్తి గీతాలు మిన్నంటగా, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సైనికులకు అనుకూలంగా నినాదాలు చేశారు. యువత, విద్యార్థులతోపాటు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాలుపంచుకున్నారు. జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ దేశభక్తితో పొంగిపోయింది. కూరగాయల మార్కెట్ ప్రాంతం నుండి ప్రారంభమైన తిరంగ ర్యాలీ హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై కొనసాగి ప్రభుత్వ ఆసుపత్రి, మార్కెట్యార్డు మీదుగా అనుసరిస్తూ గాంధీచౌరస్తా వద్ద ముగిసింది. జాతీయ ఓబిసి కమీషన్ సభ్యుడు, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరైన్నారు. ప్రజలు జాతీయ జెండాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఈసందర్భంగా గాంధీచౌక్ వద్ద జరిగిన తిరంగర్యాలీ ముగింపు సమావేశంలో తల్లోజు ఆచారి మాట్లాడుతూ త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదుల శిబిరాలను నేలమట్టం చేసిందన్నారు. వందలాది మంది ఉగ్రమూకలను అంతం చేసి భారత రక్షణ వ్యవస్థను మన త్రివిధ దళాలు ప్రపంచానికి సత్తా చాటాయని కొనియాడారు. మన ఆడపడుచుల సింధూరం చెరిపిన ఉగ్రవాదులకు భారత ఆర్మీ సరైన రీతిలో సమాధానం చెప్పిందన్నారు. ఉగ్రవాద శిబిరాలతో పాకిస్తాన్దేశం ప్రపంచదేశాలఛీత్కారానికి గురవుతుందన్నారు. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఆపరేషన్ సింధూర్ను విజయవంతంగా చేపట్టిందన్నారు. ఉగ్రవాదాన్ని భారతదేశం ఎన్నటికీ ఊపేక్షించదని, దానిని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్కు భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని



చెప్పారు. అంతకు ముందు ఆపరేషన్ సింధూర్లో వీరమరణం చెందిన సైనికులకు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కండె హరిప్రసాద్, గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, పాతకోట శ్రీశైలం, టిల్లుయాదవ్, ధ్యాసం వంశీకుమార్, చుక్కా అల్లాజీగౌడ్, మధుచారి, కర్నకోటమనోహర్, దొంతు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు కెకెశ్రీను, పట్టణ అధ్యక్షుడు విక్రమ్రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, కోట్ల వెంకటేశ్, మహమూద్, గోలి శ్రీనివాస్, మెక్తాల వెంకటయ్య, మాజీ చైర్మన్రాంపాల్నాయక్, భీమనపల్లిదుర్గయ్య, కడ్తాలమహేశ్, పద్మ ప్రశాంత్, గుత్తిదామోదర్, దుడ్డుకృష్ణయాదవ్, బైకశ్రీశైలం, శ్రీకాంత్సింగ్, పాలాది శ్రీనివాస్, వడ్డెరాజు, జగన్ఎన్ఎన్ఆర్, విజయ్కృష్ణ, నరేందర్ నాయక్, నల్లబోలురాము, విష్ణుచారి, చెక్కాల సాయికుమార్, వడ్డెరాజు, భగవాన్రెడ్డి, శ్రీనుచారి, తోట మల్లేశ్, గాజుల మల్లయ్య, వరికుప్పల శ్రీను, రవికుమార్, పద్మఅనిల్, పాష తదితరులు పాల్గొన్నారు.



### రైల్వేబ్రిడ్జి నిర్మాణానికి

## రూ.184 కోట్ల మంజూరు పట్ల హర్షం

**ఎమ్మెల్యేను సన్మానించిన పలు సంఘాల నేతలు**

**షాద్నగర్, ప్రభాతవార్త, మే26 :** షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వాలు రూ.184 కోట్లు మంజూరు చేయడం పట్లపలు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. షాద్నగర్ తాలుకా జాయింట్ యాక్షన్ కమిటీ,బీసీసేన నాయకులు సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను వేర్వేరుగా కలుసుకొని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ చటాన్పల్లి రైల్వేగేటు సమస్య ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు గుదిబండగా మారిందని,అత్యవసరపరిస్థితుల్లో ఎంతోమందిపలురకాలుగా ఇబ్బందులను ఎదుర్కొన్నారని, ఈ సమయంలో స్థానిక ఎమ్మెల్యే శంకర్ చొరవతీసుకొని వంతెన నిర్మాణానికి ప్రభుత్వంనుండి నిధులు విడుదలయ్యే విధంగా ఒత్తిడి తీసుకువచ్చి రూ.184 కోట్లుమంజూరు చేసేలా కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆయా కార్యక్రమాల్లో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ తాలుకా చైర్మన్ ఎం.జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్రాజ్, గొర్ల రాము, అర్జునప్ప, మందారం నర్సింహులు, బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప, జిల్లా కన్వీనర్ సదర్ శ్రీనివాస్, బీసీసేన పట్టణ అధ్యక్షుడు తంగిడిపల్లి శంకర్, కార్యదర్శి జూపల్లి చంద్రశేఖరన, కోశాధికారి చందూర్ లల్, జమాల్పూర్ బాల్రాజ్, నర్సింలు, అసెంబ్లీ మహిళాఅధ్యక్షురాలు బాస వరలక్ష్మీ, ఆయా మండలాల మహిళా అధ్యక్షురాలు జలజ,పేట జయ శ్రీకాంత్,ఫరూఖ్నగర్మండలఉపాధ్యక్షురాలుస్రవంతి, పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, మమత,బాలమణి, సరస్వతి, సురిగి శారద, పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్



**షాద్నగర్, ప్రభాతవార్త,మే26 :** షాద్నగర్ పట్టణంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులను సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ నటరాజ్, నేతలు చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూరు బస్వం, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, ముబారక్ అలీఖాన్, కొమ్ము కృష్ణ, నర్సింహులు, శ్రీనివాస్, రవితేజ, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31న ఛలో వరంగల్



షాద్నగర్, ప్రభాతవార్త, (మే26) : ఎమ్మార్పీఎస్ అన్ని విభాగాల కార్యకర్తల ఆధ్వర్యంలో ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డిజిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మా మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నరసింహ్మా మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల నుండి జాతి కోసం ఉద్యమ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని, ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈనెల 27న ఢిల్లీలో మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు అందుకొని, ఈనెల 31న వరంగల్కు రానున్న ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు డ్రెస్ కోడ్ ధరించి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగభూషణం మాదిగ, కల్లెపల్లి బాలరాజు మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు చెన్నగళ్ల శ్రావణ్ కుమార్ మాదిగ, గూడెపు ప్రవీణ్ మాదిగ, నాయకులు చెరుదువల్లి లింగం మాదిగ, రాయికల్ వెంకటేష్ మాదిగ, దశరథ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్లో మృత దేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలి



**షాద్నగర్, ప్రభాతవార్త మే26:** ఈనెల 21నజరిగినచత్తీస్ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ ఎన్కౌంటర్లో రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పరిధిలోని కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మీ (భూమిక) మృతదేహంతో పాటు ఎన్కౌంటర్లో మృతి చెందిన ఆంధ్రప్రదేశ్తెలంగాణకు సంబంధించిన వారిమృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పాల నిషాద్నగర్పట్టణంలో ప్రజా సంఘాలు, పౌరహక్కుల నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తిరుమలయ్య, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, ప్రజాసంఘాల నాయకులు, తెలంగాణ ఫ్రంట్ నాయకులు అర్జునప్ప, పాలమూరు అధ్యయనవేదిక కన్వీనర్ రవీద్రనాథ్ తదితరులు మాట్లాడుతూ..

చత్తీస్ఘడ్ పోలీసులువిజయలక్ష్మీ మృతదేహాన్ని బంధువులకుఅప్పగించకుండా తీవ్ర ఇబ్బందుల కుగురి చేస్తున్నారని, చత్తీస్ఘడ్ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చాలాక్రూరంగా వ్యవహరి స్తున్నాయని, శవాలపట్లపాటించాల్సిన కనీస మర్యాదను,బాధ్యతను కూడా పాటించడం లేదని, నాలుగు రోజులుగా శవాల కోసం బంధుమిత్రులు ఆసుపత్రి చుట్టూ పడిగాపులు కాస్తుంటే చత్తీస్ఘడ్ పోలీసులు వారిని అనేక రకాలుగాఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. మఒక్కోసారి శవాలన్నీ మార్చు రీలో గుట్టలుగా పడవేసి సిబ్బంది ఎవరిదారిన వారు వెళ్లిపోయారని, శవాలను అప్పజెప్పాలని ఎస్పీని అడిగితేఆయన హైకోర్టు ఆర్డర్ను చెత్త కాగితంలా పక్కన పడేసి ఇక్కడే మృతదేహాలను ఖననం చేసుకోండి అంతకంటే మార్గం లేదని చెబుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఇవన్నీ ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతున్నట్లు వారు పేర్కొన్నారు.

# రైతు ముంగిట్లోశాస్త్రవేత్తలు కార్యక్రమం

**శామీర్పేట, మే 26, ప్రభాతవార్త :**

పంట మార్పిడి చేసి అధిక దిగుబడితో మరింత ఆదాయాన్ని పొందాలని రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ సిహెచ్ అనురాధ, డాక్టర్ బి.లక్ష్మిప్రసన్నలు సూచించారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశ్వాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించటం జరిగింది. దీనిలో రైతులకు పంట సాగు, దిగుబడికి సంబంధించి ఆ శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు చేశారు.

తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని, అవసరం మేరకు రసాయనాలు వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. విత్తనాల, మందుల రశీదులు జాగ్రత్తగ భద్రపర్చుకోవాలని కష్ట కాలంలో నష్టపరిహారం పొందాలని సూచించారు. సాగునీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలన్నారు. పంట మార్పిడి పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని ఆ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అనురాధ, లక్ష్మిప్రసన్నలు రైతులకు



గ్రామపంచాయతీ వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం జరిగిన దృశ్యం

సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎఇఒ వి.లక్ష్మణ్గౌడ్, విద్యార్థినిలు కె.రోహిత, వి.శిరీష, రైతు సమితి అధ్యక్షులు సుదాకర్రెడ్డి, మాదవిలత, విఒఎ, కేశ్వాపూర్రైతులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు రైతులు పాటించాలని వారు కోరారు.

## తై బజార్ వేలం పాట రాబడి రూ.24.77 లక్షలు

**ఘట్కేసర్ రూరల్, మే 26, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ తై బజార్ను వేలం పాటలో 24 లక్షల 77 వేలకుగాను కక్కెర్ల శ్రీనివాస్ దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కమిషనర్ అధ్యక్షతన తై బజార్ వేలం పాట నిర్వహించినట్లు తెలిపారు. తై బజార్ వేలం పాటలో 9 మంది పాల్గొన్నట్లు తెలిపారు. పోటపోటీగా సాగిన వేలం పాటలో ఏడాది కాలానికి కక్కెర్ల శ్రీనివాస్ 24 లక్షల 77 వేలకు దక్కించుకున్నట్లు తెలిపారు. పాతమున్సిపల్ పరిధికిగాను 16 లక్షల 77 వేల రూపాయలు, విలీన ఐదు గ్రామాలకు 8 లక్షలకు తైబజార్ను దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్తో పాటు మేనేజర్లు కె. నిర్మల, టి. అశోక్, ఆర్ఓ. కిరణ్ కుమార్, ఆర్ఐ సాయిరాజ్ ు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎంకు ఘన స్వాగతం



**ఆమనగల్లు, మే 26, ప్రభాత వార్త:** ఆమనగల్లు పట్టణంలో సోమవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు పార్టీ శ్రేణులతో ఘన స్వాగతం లభించింది. నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో పలు ప్రభుత్వ కార్యక్రమంలోపాల్గొనేందుకు రోడ్డుమార్గంలో బయలుదేరుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మార్గమధ్యలోని ఆమనగల్లులో కార్యకర్తల కోరిక మేరకు రాజీవ్ చౌరస్తా వద్ద కొద్దిసేపు ఆగారు. మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పార్టీ సీనియర్ నాయకులు మండ్లి రాములు, గుర్రం కేశవులు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు భట్టి విక్రమార్క కు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తల చేతుల మీదుగా శాలువా సన్మానం పొందిన డిప్యూటి సీఎం తిరిగి అచ్చంపేటకు బయలుదేరి వెళ్లిపోయారు. ఈసంధర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సందడి చేశారు. వస్పుల శ్రీశైలం, కృష్ణ నాయక్, ఖాదర్ ఖాద్రి, ఖాదర్,కరీం,రహీం,కండెసాయి,రాఘవేందర్,మల్లేశ్నాయక్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థుల సందడి



ఆమనగల్లులో కలుసుకున్న 25ఏళ్ళనాటి బాల్యమిత్రులు

**ఆమనగల్లు,మే26,ప్రభాతవార్త:**చిన్నప్పుడుకలిసిపాఠశాల విద్యనభ్యసించిన బాల్యమిత్రులు పాతిక సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం పేరుతో తిరిగి కలుసుకుని సందడి చేశారు. వివేకా విద్యా భారతి హై స్కూల్లో 1999-2000 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారంపూర్వవిద్యార్థుల సమ్మేళంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిపోయిన నాటివిద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళ నానికి తరలివచ్చి బాల్య మిత్రులను కలుసుకున్నారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డేన్స్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. నాడు విద్యాభోధన చేసినగురువులనుఆహ్వానించిసన్మానించారు. 25ఏళ్ళతరువాత కలుసుకోవడంతోబాల్యమిత్రులుతరగతిగదులలోచిన్ననాటి మధుర జ్ఞాపకాలతో పాటు ఆప్యాయత,అనుబంధాలపంచుకుంటూ ఉల్లాసంగా గడిపారు. నాటిపాఠశాలప్రిన్సిపాల్వెంకటేశ్వరశర్మ,ఉపాధ్యాయులు పరందాములు ,సంధ్య,కన్నాజీ,భీముడు,శ్రీలత,అవ్వారిశివలింగం అధ్యాపక బృంధాన్ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎంగలిప్రసాద్, కమటంరమేష్,కండెరామ్నరేష్,సంతోష్, శ్రీకాంత్,విజయ్,రూపేష్, రాఘవ,జగన్,రామ్మోహన్,సంతోష్, అక్బర్, జిశ్రీనివాస్, సంజీవరెడ్డి, విజయ్కుమర్,అక్బర్, కృష్ణరాము,కొండల్రెడ్డి,రాజుగౌడ్, అనిత,శివలీల, ప్రసన్న,సుభాష్,లీల, కె.శ్రీను, చంద్రమోహన్ రెడ్డి,గణేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## హైస్కూల్ రూపకల్పనకు శ్రీకారం

**పాఠశాలను పరిశీలించిన ఇంజనీర్లు**

**నందిగామ మే 26 ప్రభాతవార :**నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం ఆర్అండ్ బి శాఖ అధికారులు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి హైస్కూల్ ను పరిశీలించారు. భవిష్యత్ తరాల కోసం పరితపిస్తున్న ఎమ్మెల్యే ఆదేశానుసారం పాఠశాల స్థలాన్ని సమగ్రంగా డిజిటల్ సర్వే నిర్వహించి పాఠశాలను అన్ని హంగులతో , మౌలిక సదుపాయాలతోపాఠశాల నిర్మాణానికి నాంది పలుకుతామన్నారు. ఆర్ అండ్ బి డిఇ రాములు, ఏఈలు హేమంత్, భూపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ జాంగారీ రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్నగర్, ప్రభాతవార్త, మే26:** షాద్నగర్ నియోజకవర్గంలోని అర్హులైనపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా వస్తాయని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

సోమవారంమండల పరిధిలోని బూర్గుల, కాశిరెడ్డిగూడ, కడియాల కుంటతండాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఎంపీడీవో బన్సీలాల్, ఎంపీవో జయంత్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరోజ, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య గౌడ్, శేఖర్గౌడ్, అర్జున్, రాజునాయక్ ,లక్ష్మణ్, నర్సింలు, పరుశురాం,జగన్,అంజయ్య, చింటు,రాజు,మల్లేష్,రాజు గౌడ్, మల్లేష్, రాఘవేందర్ రెడ్డి, మాధవ రెడ్డి,శివకుమార్,లింగం,దర్శన్గౌడ్, ఆంజనేయులు,వెంకట్ పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**శంకర్ పల్లి మే 26 పభాతవార్త,:**

మండలపరిధిలోని ధోబిపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003,2004లో చదివిన 10వ తరగతివిద్యార్థులు సోమవారం ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరు ఒక కలుసుకొని ఆత్మీయంగా పలకరించు కున్నారు. పూర్వపు ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఆనందం, ఉమాదేవి,ఉమా, రమాదేవిలను శాలువాలు పూలమాలతో సత్కరించారు.

